ఇరాక్ మహిళకు

# అరుదైన సర్జరీ



సిటీబ్యూరో, న్యూస్‌లైన్: బాంబు పేలుడులో ముఖం మొత్తం కాలిపోయిన ఇరాక్‌కు చెందిన 30 ఏళ్ల మహిళ ముఖాన్ని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా తిరిగి బాగు చేసినట్లు అపోలో ఆస్పత్రి ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ దేబ్‌రాజ్‌షోమ్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులకు శస్త్రచికిత్స వివరాలను వెల్లడించారు. ఏడాది క్రితం రోడ్డు మీది వస్తువును తీసుకోబోగా జరిగిన పేలుడుతో ముఖం కుడివైపు భాగం పూర్తిగా దెబ్బతింది. ఒక కన్ను పూర్తిగా పోగా, మరో కంటికి దాదాపు అంధత్వం ఏర్పడిందన్నారు. తొలుత జోర్డాన్‌లో శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆమె తనను సంప్రదించిందని డాక్టర్ చెప్పారు. తొమ్మిది గంటలపాటు నిర్వహించిన శస్త్రచికిత్స ఫలితాన్నిచ్చిందన్నారు. దవడ కండరాలతో సహా ముఖానికైన మొత్తం గాయాలకు చికిత్స చేసినట్లు చెప్పారు. ఎముక భాగాల్ని అతికించేందుకు టైటానియం ప్లేట్లు వినియోగించినట్లు చెప్పారు. రీ కన్‌స్ట్రక్టివ్ సర్జరీగా వ్యవహరించే ఈ సర్జరీ హైదరాబాద్‌లో ఇదే ప్రథమమని పేర్కొన్నారు.